RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 03 సంచిక : 332 మంగళవారం 05-03-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## ఐప్యాక్‌కి పీకేకు సంబంధం లేదు: మంత్రి జోగి రమేష్

విజయవాడ: ఒక పీకే(పవన్ కల్యాణ్) అయిపోయాడు.. ఇప్పుడు ఇంకొక పీకే(ప్రశాంత్ కిషోర్) వచ్చాడంటూ.. మంత్రి జోగి రమేష్ విసుర్లు విసిరారు. తాజాగా ఏపీ రాజకీయాలపై ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..”ప్రశాంత్ కిషోర్‌కి అసలు ఆంధ్రాలో టీమ్ ఉందా?.. అతను సర్వేలెప్పుడు చేశాడు?. ఐ ప్యాక్ కి ప్రశాంత్ కిషోర్ కి సంబంధం లేదు. ఎల్లో మీడియాలో డబ్బాలు కొట్టేందుకు ఆయనేవో రెండు మాటలు మాట్లాడాడు. ప్రశాంత్ కిషోర్ పెట్టిన పార్టీ ఏమైంది?. ప్రశాంత్ కిషోర్ ని ఎవరూ పట్టించుకోరు. టీడీపీ రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌నే పీకే చదువుతున్నారు” అంటూ విమర్శలు గుప్పించారు... ‘చంద్రబాబు ఆడిస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఎంతంది పీకేలు వచ్చినా, చంద్రబాబు వచ్చినా జగన్ గెలుపును ఆపలేరని.. జగనన్న పాలనను ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార’ని మంత్రి జోగి రమేష్ అన్నారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా “ శ్రీ ప్రస్థానం దినపత్రికలో “ పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, బిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# నేడు టిడిపి, జనసేనల బిసి డిక్లరేషన్



ఉమ్మడిగా ప్రకటించనున్న ఇరు పార్టీల నేతలు

బిసి డిక్లరేషన్ సభకు భారీగా ఏర్పాట్లు

అమరావతి,మార్చి4 : బీసీ డిక్లరేషన్‌ను నేటి సభలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ ప్రకటిస్తారని ఏపీ తెలుగుదేశం అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ...టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి రాగానే ఏం చేస్తామనేది ఈ సభ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఏపీ నలుమూలల నుంచి పార్టీలకతీతంగా బీసీలు ఈ సభకు భారీగా తరలి రాబోతున్నారని అన్నారు. సుమారుగా మూడు లక్షల మంది ఈ సభకు హాజరవుతారని చెప్పారు. ఈ సభను ఫెయిల్ చేయాలని జగన్ ప్రభుత్వం అన్ని ఆటంకాలు సృష్టిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీ బస్సులు అద్దెకు అడిగినా ఇవ్వకుండా ఆటంకాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ సభకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టించినా కాలినడకనైనా బీసీలు తరలివస్తారని చెప్పారు. ఐదుగురు రెడ్లకు రాష్ట్రాన్ని జగన్ పంచారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఇదిలావుంటే తాడేపల్లిగూడెం జెండా సభ తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ కలిసి మరోసారి సభలో పాల్గొంటున్నారు. రెండుపార్టీలు ఉమ్మడిగా కలిసి నిర్వహిస్తున్న జయహో బీసీ సమావేశంలో ఇద్దరూ కలిసి బీసీ డిక్లరేషన్‌ను విడుదల చేయనున్నారు.మొదట పవన్ కల్యాణ్ ఈ సభకు హాజరవడంపై స్పష్టత లేదు. ఇతర కార్యక్రమాలేమీ లేకపోవడంతో తాను కూడా జయహో బీసీకి హాజరు కావాలని నిర్ణయించుకున్నారు. ఇందు కోసం పవన్ కల్యాణ్.. మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో యనమల రామకృష్ణుడు అధ్యక్షతన బీసీ డిక్లరేషన్ కమిటీ సమావేశం జరిగింది. జనసేన కూడా ఈ డిక్లరేషన్ కమిటీలో భాగంగా ఉంది. ఇందులో టీడీపీ నేతలు యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, కాల్వ శ్రీనివాసులు, బీద రవిచంద్ర, అనగాని సత్యప్రసాద్, పంచుమర్తి అనూరాధ, బండారు సత్యనారాయణమూర్తి, రామారావు, గౌతు శిరీష, బీకే పార్థసారథి, కొనకళ్ల నారాయణ, గుంటుపల్లి నాగేశ్వరరావు, నిమ్మల కిష్టప్ప, రవికుమార్, జనసేన నేతలు బోనబోయిన శ్రీనివాసయాదవ్, పీ మహేశ్, చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు. బీసీ డిక్లరేషన్ లో పొందుపర్చాల్సిన అంశాలపై చర్చించారు.జగన్ రెడ్డి పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారని బీసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా డిక్లరేషన్ ఉంటుందన్నారు. జగన్ చేసిన మోసం నుండి కోలుకుని ఎదిగేలా ప్రోత్సహించడమే టీడీపీ లక్ష్యమని.. స్పష్టం చేశారు. మంగళవారం నాగార్జున యూనివర్సిటి ఎదురుగా భారీ సభ ఏర్పాటు చేశారు. అందులో డిక్లరేషన్ ను ప్రకటించారు. టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో మంగళవారం జయహో బీసీ సభ నిర్వహిస్తున్నారు. బీసీల అభ్యున్నతి కోసం నిజంగా పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. బీసీలే తమ డిక్లరేషన్ ను రూపొందించుకునే అవకాశాన్ని టీడీపీ కల్పించిందని కొల్లు రవీంద్ర వెల్లడించారు. బీసీలకు అన్ని రకాలుగా మేలు చేకూర్చడమే టీడీపీ లక్ష్యం అని స్పష్టం చేశారు. బీసీల ఇళ్లకు వెళ్లి అభిప్రాయాలు సేకరించి డిక్లరేషన్ రూపొందించామని తెలిపారు. అభిప్రాయ సేకరణలో భాగంగా క్షేత్రస్థాయిలో 850 సమావేశాలు నిర్వహించామని కొల్లు రవీంద్ర వివరించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంతో పాటు బీసీ కులగణన నిర్వహణకు సంబంధించిన అంశాల్ని కూడా డిక్లరేషన్లో ప్రకటిస్తామన్నారు. జయహో బీసీ డిక్లరేషన్ మహాసభకు రాష్ట్రం నలుమూలల నుంచీ బీసీలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ సోదరుల నినాదాలతో తాడేపల్లి ప్యాలెస్ కంపించాలని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బీసీ డిక్లరేష్ తర్వాత ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లను కూడా టీడీపీ ప్రకటించనుంది. ఇప్పటికే టీడీపీలోని ఆయా వర్గాల నేతలు.. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని డిక్లరేషన్‌లో పొందు పర్చాల్సిన అంశాలపై ఓ అభిప్రాయానికి వచ్చారు. త్వరలో జనసేన నేతలతో కూడా కలిసి.. బహిరంగసభలు ఏర్పాటు చేసి.. డిక్లరేషన్లను ప్రకటించే అవకాశం ఉంది.

## వైఎస్సార్” ఆరోగ్య శ్రీ “తో పేదలకు రక్ష..

క్రిష్టి పాడు,గ్రామ సర్పంచ్ బి శివరామిరెడ్డి..



దొర్నిపాడు, మార్చి: 04, శ్రీ ప్రస్థానం న్యూస్:- వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు, పేదల సంపూర్ణమైన ఆరోగ్యానికి రక్షణ కవచం లాంటిదని గ్రామ సర్పంచ్ బి.శివరామి రెడ్డి, అన్నారు.. మండల ఎంపీడీఓ.పి.వి. సుబ్బా రెడ్డి, ఆదేశాల మేరకు క్రిష్టిపాడు గ్రామంలోనీ గ్రామ సచివాలయం యందు గ్రామ సర్పంచ్,బి.శివ రామి రెడ్డి, పంచాయితీ కార్యదర్శి,శ్రీనివాసులు, కొత్తగా మంజూరైన వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులను గ్రామ వాలంటరీలకు వారి చేతుల మీదుగా సోమవారం నాడు పంపిణీ చేశారు..అనంతరం గ్రామ సర్పంచ్ బి. శివరామిరెడ్డి,మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలన్న లక్ష్యంతోనే గతంలో ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా కేవలం రూ.5 లక్షల వరకూ మాత్రమే ఉచిత వైద్యం అందించే వారని.. కాలానికి అనుగుణంగా పెరుగుతున్న వైద్య ఖర్చులను దృష్టి లో పెట్టుకుని దీన్ని పరిమితిని రూ.25 లక్షల వరకూ పెంచుతున్నట్లు సి ఎం.జగన్ మోహన్ రెడ్డి,ప్రకటించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డు,ను పేదలందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు...

## నెల నెల జీతం తీసుకోవడం తెలుసు కానీ ప్రజలకు త్రాగునీరు అందించడం తెలియదా..?

గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కరించండి..?

వేసవి కాలంలో గొంతెండు తున్నది..?

ఏఐవైఎఫ్ తాలూకు అధ్యక్షులు జాఫర్ పటేల్,..!

శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్ద కడుబూరు మండలంలోని కల్లుకుంట, మేకోడోనా, చిన్న కడబూర్, కంబలదీన్నే గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని, ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో ఈవో ఆర్ డి జనార్ధన్ కు వినతి పత్రం అందజేశారు, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ మాట్లాడుతూ వేసవికాలం సమిస్తుందని దీని దృష్టిలో ఉంచుకొని ఎంపీడీవో మరియు ఆర్డబ్ల్యూఎస్ నిర్లక్ష్యం ఎల్.ఎల్.సి ద్వారా మండలంలో ఉన్న చెరువులు ఎస్ ఎస్ ట్యాంకులను తాగునీటితో నింపాలని వారు కోరారు, నాయకులకు చెప్పిన సర్పంచులకు చెప్పిన తీరు మాత్రం మాడం లేదు త్రాగునీరు కావాలంటే ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి బహుశా ఏ గ్రామంలో కూడా ఉండదేమో అంటే తమ గ్రామంలో మాదిరిగా చేతగానే నాయకులు ఉన్నారేమో నాని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



## ఈ - పంట నమోదు పై అభ్యంతరాల స్వీకరణ..

కోవెల కుంట్ల ఏ డి ఏ. సుధాకర్.

దొర్ని పాడు, మార్చి: 04, శ్రీ ప్రస్థానం :- 2023- 24, సం “ రబీ పంట లకు సంబంధించి ఈ- పంట నమోదు పై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 5వ తేదీ లోపు సంబంధిత పత్రాలను వెంటనే వి. ఏ ఏ, లకు అందించాలని కోవెల కుంట్ల ఏ డి ఏ. సుధాకర్,రైతులకు తెలిపారు.. సోమవారం నాడు మండలంలోని డబ్ల్యు. కొత్త పల్లె, గ్రామ సచివాలయం లో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఏ డి ఏ. మండల వ్యసాయాధికారినీ. కె. సునీత,లు పాల్గొన్నారు.. అంతరం ఏ డి ఏ.మాట్లాడుతూ రబీ సీజన్లో భాగంగా వివిధ రకాల పంటలు సాగు చేసుకొని ఈ - పంట నమోదు చేయించుకున్న రైతుల జాబితాను గ్రామ సచివాలయంలో ప్రచురించడం జరిగిందన్నారు.. అందుబాటులో ఉన్నా సచివాలయం కు వెళ్ళి రైతులు తమ పేర్లను సరిచుకొని ఏమైనా తప్పులు ఒప్పులు ఉన్న యెడల వెంటనే గ్రామవ్యవసాయ సహాయ కులను సంప్రదించి అభ్యాంత్రాలకు సంబించిన అర్జీలను ఈ నెల 5 వ తేదీ లోపు సమర్పించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వి ఏ ఎ. వంశి, రైతులు పాల్గొన్నారు..



## పికె వ్యాఖ్యలపై రాజకీయ దుమారం

ప్రశాంత్ వ్యాఖ్యలు అర్థరహితం అన్న వైసిపి

రాజకీయ బిచ్చడాగు అంటూ మంత్రుల ధ్వజం

విశాఖపట్నం,మార్చి4 : ఏపీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ చేసిన కామెంట్లు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. 2024 ఎన్నికల్లో ఏ పార్టీ గెలవబోతుందన్న అంశంపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలు ఏపీలో రాజకీయ దుమారాన్ని రేపుతున్నా యి. పీకే వ్యాఖ్యలను ప్రతిపక్ష టీడీపీ, జనసేన కూటమి తమకు అనుకూలంగా సోషల్ మీడియాలో విస్తృతంగా సర్కులేట్ చేసుకుంటుండగా అధికార వైసీపీ పీకే వ్యాఖ్యలను తిప్పి కొడుతోంది. పీకే వ్యాఖ్యలకు కౌంటర్ గా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కౌంటర్లు ఇస్తున్నారు. ముఖ్యంగా ఏపీ మంత్రులు పీకేపై తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రశాంత్ కిషోర్ ఏమైనా మాయల ఫకీరా అని ప్రశ్నిస్తున్నారు. బిహార్‌లో రాజకీయ పార్టీ పెట్టి, వివిధ పార్టీలకు పొలిటికల్ వ్యూహకర్తగా పని చేస్తున్న ప్రశాంత్ కిషోర్ కు ఏపీ రాజకీయాలతో ఏంటి సంబంధం అని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఒక కాన్లేవ్ లో ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. ఏపీలో జగన్ ప్రభుత్వం మళ్లీ రాదంటూ చేసిన ప్రకటనపై మంత్రి అమర్నాథ్ ఘాటుగా స్పందించారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఆయన మాట్లాడుతూ.. బిహార్లో ప్రశాంత్ కిషోర్ ఓటమిపాలు అవుతాడు అన్నది మా నమ్మకం అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి చిత్తుగా ఓడిపోతుం దనేది పేదవాడి ఫీలింగ్ అని అమర్నాథ్ చెప్పారు. ప్రశాంత్ కిషోర్ మాటలను ఎవరు పరిగణలోకి తీసుకోరని, ఈ రాష్ట్రంలో ఉన్న పేదవాళ్ళ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటారని అమర్నాథ్ స్పష్టం చేశారు. పీకే చెప్పిన మాటలకు ఎల్లో మీడియా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. గడిచిన 5 సంవత్సరాలలో సీఎం జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల కోసం రెండున్నర లక్షకోట్ల రూపాయలను ఖర్చు చేసిందని,పేదలందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చేసిందని అన్నారు. ఈ పథకాలను చూసి ప్రజలు ఓట్లు వెయ్యరంటూ పీకే చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఏమాత్రం చేయని చంద్రబాబు ఏ విధంగా గెలుస్తాడని ప్రశాంత్ కిషోర్ చెప్తున్నారు? ఈయన ఏమైనా మాంత్రికుడా? మాయల ఫకీరా అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. ప్రశాంత్ కిషోర్ మాటలను ప్రజలు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గతంలో ఏపీ ఎన్నికల ఫలితాలపై జోస్యం చెప్పి మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ రాజకీయ సన్యాసం తీసుకున్నారని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ సైతం ఏపీ ఎన్నికల ఫలితాలపై తప్పుడు జోస్యం చెప్పి సన్యాసానికి సిద్ధంగా ఉన్నాడంటూ అంబటి రాంబాబు సెటైర్లు వేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు.

## పవన్ కల్యాణ్‌ను ఓడించేది టీడీపీనే: కొడాలి నాని

కృష్ణా: అభిమానులు అప్రమత్తంగా లేకపోతే పవన్ కల్యాణ్ మూల్యం చెల్లించుకుంటాడని మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు. పవన్ కల్యాణ్‌ను రక్షంచుకోవాల్సిన అవసరం జనసైనికులు..అభిమానులకు ఉందని తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన జన సైనికులు, పవన్ కల్యాణ్ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ‘చంద్రబాబు ఓట్లు కావాలి... కానీ సీట్లు ఇవ్వరు. మేము రాష్ట్రంలో ఏ నియోజకవర్గాన్ని టార్గెట్‌గా పెట్టుకోలేదు...175 స్థానాల్లో గెలవడమే మా లక్ష్యం. కచ్చితంగా చెబుతున్నా పవన్ కల్యాణ్‌ను ఓడించేది టీడీపీనే. ఎన్నికల అనంతరం ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది....వెన్నుపోటుకి బ్రాండ్



అంబాసిడర్లు అయిన చంద్రబాబు, నాదెండ్లను పవన్ కల్యాణ్ పక్కన పెట్టుకుని తిరుగుతున్నాడు. అధికారంలో ఉన్న ఎన్టీఆర్నే కూల్చిపడేసిన చంద్రబాబు, నాదెండ్ల వారికి పవన్ ఎంత?. 3 శాతం ఓటింగ్ ఉన్న తన సామాజిక వర్గానికి 30 సీట్లు ఇచ్చి.. 20 శాతం ఉన్న వర్గానికి 24 సీట్లిచ్చాడు.... జనసేనకి ఇచ్చిన సీట్లలో పది కచ్చితంగా ఓడిపోయే సీట్లు ఉన్నాయి. ఇవ్వడానికి చంద్రబాబుకి.. తీసుకోవడానికి పవన్‌కు సిగ్గుండాలి. రాజ్యాధికారం కోసం ఎదురుచూస్తున్న పవన్ సామాజిక వర్గం ఓట్లు ట్రాన్స్ ఫర్ అవ్వవు’ అని కొడాలి నాని అన్నారు.కృష్ణాజిల్లా: సచివాలయం కూడా తాకట్టు పెట్టేశారన్న చంద్రబాబు వ్యాఖ్యలపై మాజీ మంత్రి కొడాలి నాని ఫైర్ అయ్యారు. సచివాలయాన్ని తాకట్టు పెట్టారని చంద్రబాబుకు గగ్గోలు పెడుతున్నాడని మండిపడ్డారు. ‘నేడు రాష్ట్ర అప్పులు రూ. 4లక్షల కోట్లు ఉంటే... రూ. 2.50లక్షల కోట్లు చంద్రబాబు చేసినవే. ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టకుండానే... చంద్రబాబు రెండున్నర లక్షల కోట్లు అప్పు చేశారా?.ప్రజలకు అవసరమైనప్పుడు... ప్రభుత్వ ఆస్తులను బ్యాంకులకు తాకట్టు పెట్టడం మామూలే. సచివాలయం అనేది పది ఎకరాల ఆస్తి మాత్రమే. ప్రత్యేకించి ఏ ఆస్తులు తాకట్టు పెట్టాలో అన్న విషయం రాజ్యాంగంలో ఏమైనా రాశారా? ప్రజల అవసరాల కోసం...ప్రభుత్వ వెసులుబాటును బట్టే ఆస్తులు తాకట్టు పెట్టడం జరుగుతుంది. చిల్లర రాజకీయ నాయకుడు.. చంద్రబాబు చేస్తేనే సంసారం’ అని కొడాలి నాని అన్నారు.

## లంచం కేసుల్లో ప్రజాప్రతినిధులకు మినహాయింపు లేదు: సుప్రీం



ఢిల్లీ: లంచం కేసుల్లో చట్టసభ్యులకు మినహాయింపు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎంఎల్‌ఎ, ఎంపిలు అవినీతికి పాల్పడితే విచారణ ఎదుర్కొవాల్సిందేనని కోర్టు తీర్పు వెల్లడించింది. చట్ట సభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు ఓటు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పు ఇచ్చింది. ఈ సందర్భంగా 1998 నాటి తీర్పును ఉన్నత న్యాయస్థానం కొట్టేసింది. 2012లో ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశంలో పెను సంచలనం సృష్టించిన విషయం విధితమే. రాజ్య సభ ఎన్నికలలో ఆ పార్టీ శాసన సభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం తీసుకొని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు రావడంతో సిబిఐ కేసు నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలి కోరుతూ సీతా హైకోర్టు తలుపుతట్టారు. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.2019లో అప్పటి ప్రధాని న్యాయ మూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపి, ఎంఎల్‌ఎలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినపుడు వారిపై చర్యలు తీసుకొవచ్చా లేదా వారికి రక్షణ కల్పించాలా? అనే అంశంపై ఐదుగురు సభ్యుల గల రాజ్యాంగ ధర్మసనానికి సిఫార్సు చేసింది. పివి నరసింహారావు వర్సెస్ సిబిఐ కేసు విషయం సదర్భంగా సభలో చేసే ప్రసంగాలు, సభలో వేసే ఓట్లపై ఎంపిలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులు గల దర్మాసనం తీర్పును వెల్లడించడంతో పాటు ఈ అంశాన్ని పున:పరిశీలించాల్సిన అవసరం ఉందని, ఇందు కోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది.ఎంఎల్‌ఎ, ఎంపిలు చట్ట సభల్లో అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెల్లడించింది.

## బయటపడ్డ జగన్ ఫ్యాక్షన్ ముసుగు

బరితెగింపు చర్యలకు పాల్పడుతున్న జగన్

నారా లోకేశ్ ఘాటు విమర్శలు

అమరావతి,మార్చి4 : ఓటమి ఖాయమని తేలిపోవడంతో ముఖ్యమంత్రి జగన్ ముసుగు తీసేసి ఫ్యాక్షనిస్టు పోకడలతో బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ (దుయ్యబట్టారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ నియంత పోకడలకు తట్టుకోలేక ఇటీవల నెల్లూరు జిల్లాలోని సీనియర్ నేతలంతా చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. అయితే దాన్ని జీర్ణించుకోలేని సైకో జగన్... టీడీపీ నేతల ఇళ్లపై పోలీసులను ఉసిగొల్పారని మండిపడ్డారు. మాజీ మంత్రి నారాయణ అనుచరులైన విజేతారెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, ఫైనాన్షియర్ గురుబ్రహ్మం ఇళ్లపైకి పోలీసులను పంపి భయానక వాతావరణం సృష్టించారన్నారు.మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడబోతున్న సమయంలో పోలీసులు.. జగన్ చేతిలో కీలుబొమ్మలుగా మారడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమే అని వ్యాఖ్యలు చేశారు.

# సంపాదకీయం

మంగళవారం 05-03-2024

## ప్రతిపక్షాలకే అవినీతి మరకలా....

స్వతంత్ర రాజ్యాంగ సంస్థలుగా ఉండాల్సిన సిబిఐ, ఇడి, ఐటి సంస్థల దాడులు, కేసులు విచారణ, అరెస్ట లు, పని విధానం ప్రస్తుతం సంచలనం కలిగిస్తున్నాయి.ప్రధానిగా మోడీ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఇడి, ఐటి దాడులు ప్రత్యర్థి రాజకీయ పార్టీలపై నిత్యకృత్యమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాదుచివరకు, న్యాయ వ్యవస్థ, చట్టసభల స్వతంత్రను సైతం అనుమానించేలా కొన్నిసంఘటనలు జరుగుతున్నాయి. దేశంలో చురుకైన ప్రత్యర్థులు అందరిపై సిబిఐ, ఇడి, ఐటి దాడులు, కేసులు నిత్యకృత్యం అయ్యాయి.ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రత్యర్థి రాజకీయ పక్షాల ప్రభావిత నేతల్ని ప్రచారానికి దూరం చేయాలన్న వ్యూహం కనిపిస్తుందని, బిజెపిపై 'ఇండియా' కూటమి ఆరోపణగా ఉంది? ఇటీవల జరిగిన సంఘటనలే తీసుకుంటే భూకుంభ కోణం పేరుతో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఇడి అరెస్టుకు ముందు ముఖ్యమంత్రిగా రాజీనామా చేయడంతో జార్ఖండ్ రాష్ట్రంలో అధికార సంక్షోభం ఏర్పడింది. జార్ఖండ్ ముక్తి మోర్చాను స్థాపించి గిరిజన ఉద్యమం ద్వారా శిబుసోరెన్ స్వతంత్రంగా జార్ఖండ్‌లో అధికారం లోనికి వచ్చారు.ఆయన కుమారుడే హేమంత్ సోరెన్. కాంగ్రెస్‌తో కలిసి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన హేమంత్ సోరెన్ బిజెపి ప్రత్యర్థిగా ప్రస్తుతం గిరిజన తిరుగుబాటు నేత పేరుతో ఉన్న బిర్షాముండా జైలులో విచారణ ఖైదీగా ఉన్నారు. ఇక ఇదే బాటలో ఎన్నికల ముందు డిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేసే కుట్ర జరుగుతోందని ఆప్ ఆరోపించింది. నిజంగా కేజ్రీవాల్ పరిస్థితిని బిజెపి విచారణ పేరుతో భయానకంగా మార్చింది. అవినీతికి వ్యతిరేక ఉద్యమంలో పుట్టన కేజ్రీవాల్, ఆమ్‌ఆద్మీ పార్టీని పీకల్లోతు అవినీతి కేసుల్లోకి దింపి ఆ పార్టీ రాజకీయ మార్క్‌ను బిజెపి తుడిచివేసిందనే ఆవేదన ఆప్ కార్యకర్తల్లో ఉంది. ఆప్ జాతీయ పార్టీ హోదా పొందడం, పంజాబ్ విజయం తర్వాత ఆప్ పార్టీపైన ఈ రకమైన దాడులు తీవ్రం అయ్యాయనే అనుమానం ఆ పార్టీ నేతలలో ఉంది. ఇంకా చిత్రం ఏమంటే తమ ఎంఎల్ఎలను కొనుగోలు చేసి తమ ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించిన కేజ్రీవాల్, విద్యామంత్రి ఆతీశీలపై బిజెపి కేసుపెట్టి కేంద్రం ఆధీనంలోని పోలీసులను ముఖ్యమంత్రిని విచారించేందుకు పంపడం విశేషం.కేజ్రీవాల్ అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్న కేసు ఢిల్లీ లిక్కర్ కుంభకోణం. ఇదీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సిఫార్సుల మేరకు సిబిఐ, ఇడి చేపట్టిన కేసులే! వందకోట్ల కుంభకోణం అన్నారే కానీ ఇంత వరకు ఎలాంటి రికవరీలేదు. ఇప్పటికే ఢిల్లీ విద్యా వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఈ కేసులో ఏడాదిగా విచారణ ఖైదీగా జైలులో ఉన్నారు. దేశానికే తలమానికంగా వైద్యం ప్రజలకు చేరువ చేసిన మోహళ్ళ క్లినిక్ సృష్టి కర్త సత్యేంద్ర జైన్ ఇడి అండర్ ట్రయల్ ఖైదీగా రెండేళ్ళుగా జైలులో మగ్గుతున్నారు. ఇంకా మరీ విచిత్రం ఏమంటే ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేకుండా చార్జిషీట్‌లో తన పేరు ఉచ్ఛరించారని బహిర్గతం చేసిన ఆయనకు సిబిఐ బహిరంగంగా పొరపాటు జరిగింది అని ఒప్పుకొంది. అయితే ఆయన అటు తర్వాత పార్లమెంటులో మోడీ, అమిత్ షా విదానాలు దుయ్యబట్టారు, సస్పెండ్ అయ్యారు.చివరకు లిక్కర్ కుంభకోణంలో ఉన్న ఓ అప్రూవర్ స్టేట్‌మెంట్ తీసుకుని ఎవరికైతే కేసులో పొరపాటున పేరు ఉచ్ఛరించారని ఒప్పుకున్నారో అదే కేసులో నిజంగానే చేర్చి ప్రస్తుతం విచారణ ఖైదీగా జైలు పాలయ్యారు. ఇక బీహార్‌లో బిబిపికి కొరకరాని కొయ్యగా వున్న లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం దర్యాప్తు సంస్థల వేటలో ఉండనే ఉన్నారు. ఉదాహరణకు కూటమి మారి నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా బిజెపి అండతో అధికారం చేపట్టిన మరుసటి రోజే అంతకు ముందు ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ కుమారుడు తేజస్వి యాదవ్‌కు సిబిఐ నోటీసులు ఇచ్చింది. ఇక దేశంలో బిజెపికి వ్యతిరేకంగా వున్న కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, తమిళనాడులో ఓ మంత్రి, శివసేన నేత సంజయ్ రౌత్, మమతా బెనర్జీ, సమాజ్ వాది నేత అఖిలేశ్ యాదవ్, చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, చివరకు గుజరాత్ గిరిజన నేత వరకు ఈ సంస్థలు కేసులు మోపబడ్డవారే. ఇంతేకాదు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిన మరుక్షణమే వివేక్ వెంకటస్వామిపై సైతం దాడులు జరిగాయి.వీటన్నింటి నేపథ్యంలోనే 'ఇండియా' కూటమి కన్వీనర్ మల్లిఖార్జున ఖర్గే మోడీ మళ్ళీ గెలిస్తే ఎన్నికలనేవి ఉండవు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లా నియంతగా సెటిల్ అవుతారని ప్రమాద హెచ్చరికగా చేశారు. అయితే ఈ కేసులన్నీ చూసినప్పుడు అధికారం అనేది అవినీతికి దగ్గరగా ఉంటుందా! అన్న అనుమానం రాక మానదు. ఇకపోతే ఇవే రాజ్యాంగ సంస్థలు అధికార పక్షం బిజెపిపై ఒక్క కేసు నమోదు కావడం లేదు. అంటే ఆ పార్టీలో అంతానీతిమంతులేనా? అదే ప్రధాని చెప్పకనే చెప్పడానికి ప్రయత్నిస్తున్న వ్యూహంగా కనిపిస్తుంది. అయితే బిజెపి లో వున్న నేతలేం పూర్తిగా నీతిమంతులా అన్న ప్రశ్నలు ఉదయిస్తాయి. గతంలో కాంగ్రెస్ నాయకుడుగా ఉండగా ప్రస్తుత అసోం ముఖ్యమంత్రి హిమంతు బిశ్వాస్ శర్మపై సరస్వతి కుంభకోణం ఉంది. ఆయన బిజెపిలో చేరి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి నీతివంతులయ్యారు? కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యెడ్యూరప్ప పై అవినీతి మరకను బిజెపి చెరిపేసింది. బిజెపి పార్టీతో సఖ్యతగా వున్న ప్రాంతీయ పార్టీలు సైతం ఎన్ని కేసులు ఉన్నా భద్రంగానే ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై చాలా కేసులు ఉన్నప్పటికీ కోర్టుకు సైతం హాజరు కావడం లేదు. కీలక సమయాల్లో బిజెపికి మద్దతు ఇచ్చి ఆయన భద్రంగానే ఉన్నారు. బిఆర్ఎస్‌పై ఎన్ని ఆరోపణలు వచ్చినా కేంద్ర పెద్దలు మోడీ, అమిత్ షా లు పలు మార్లు కెసిఆర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కానీ ఇడి, సిబిఐ విచారణకు కేంద్రం ఆదేశించింది లేదు. కారణం ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ వ్యతిరేక పక్షంలో ఉండడమే? గతంలో మాదిరిగా మళ్లీ ఏదైనా అవసరం రావచ్చునే బిజెపి ముందు చూపు కావచ్చును. మొత్తం మీద రాజ్యాంగ సంస్థల దాడులు, కేసులు ఎన్నికల ముందు ఎవరు నీతిపరులు, ఎవరు అవినీతి పరులు? తేల్చే అవకాశం, విచారణ తంతు ఇప్పట్లో తేలే అవకాశం లేదు. కానీ ఎన్నికల ముందు ఈ వ్యవహారం కొందరికి మోదం, కొందరికి ఖేదంలా మారింది.??

# చిక్కుముడి వీడని విజయనగరం

విజయనగరం,మార్చి 4 అధికార, విపక్షాలకు పెద్ద చిక్కుముడిగా మారింది విజయనగరం ఎంపీ అభ్యర్థి ఎంపిక. సిట్టింగ్ ఎంపీని కొనసాగించాలా? కొత్త వారికి చాన్స్ ఇవ్వాలా? అన్న తర్జనభర్జనలో అధికార పార్టీ ఉండగా, సీనియర్లు సీన్ నుంచి తప్పుకోవడంతో కొత్తముఖాల కోసం జల్లెడ పట్టి వెదుకుతోంది టీడీపీ. మరో పది పదిహేను రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నా, రెండు పార్టీల్లోనూ స్పష్టత లేకపోవడమే చర్చకు తావిస్తోంది.విజయనగరం ఎంపీ అభ్యర్థి ఎంపిక అధికార, విపక్షాలకు తలనొప్పిగా మారింది. ఉత్తరాంధ్రలోని కీలక నియోజకవర్గమైన విజయనగరం పార్లమెంట్ స్థానంలో మంత్రి బొత్సకు గట్టి పట్టుంది. గతంలో బొత్స సతీమణి ఝూన్సీలక్ష్మి విజయనగరం ఎంపీగా పనిచేశారు. ఆ తర్వాత టీడీపీ తరఫున సీనియర్ నేత అశోక్‌గజపతిరాజు ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ వ్యవహరిస్తున్నారు. ఐతే ఎంపీ బెల్లానకు మరోచాన్స్ వస్తుందా? రాదా? అన్న చర్చ జరుగుతోంది.2009లో ఏర్పాటైన విజయనగరం లోక్‌సభ స్థానంలో ఒకసారి కాంగ్రెస్, మరోసారి టీడీపీ, గత ఎన్నికల్లో వైసీపీ గెలిచాయి. ఇప్పటివరకు జరిగిన మూడు ఎన్నికల్లో ఒకసారి గెలిచిన పార్టీ మళ్లీ గెలవలేదు. అదే విధంగా ఒకసారి పోటీ చేసిన వారు.. రెండోసారి పోటీ చేసి ఓటమి చవిచూడటం ఇక్కడి ఆనవాయితీగా కనిపిస్తోంది. 2009లో ఎంపీగా గెలిచిన బొత్స ఝూన్సీలక్ష్మి ఆ తర్వాత జరిగిన 2014లో ఓటమి చవిచూశారు. 2014లో ఎంపీగా గెలిచిన కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గత ఎన్నికల్లో అనూహ్యంగా ఓటమి మూటగట్టుకున్నారు. ఇక ప్రస్తుత ఎంపీ బెల్లానకు టికెట్ వస్తుందా? రాదా? అన్న క్లారిటీ లేదు. ఆయన పనితీరుపై పెద్దగా వ్యతిరేకతగాని, అలా అని అంత సానుకూలత కాని కనిపించడం లేదు. దీంతో బెల్లానను కొనసాగించడంపై వైసీపీ అధిష్టానం తర్జనభర్జన పడుతోంది.వాస్తవానికి విజయనగరం ఎంపీగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేరును చాలా సీరియస్‌గా పరిశీలించింది అధిష్టానం. వైసీపీలో మార్పుల ప్రక్రియ చేపట్టిన తొలినాళ్లలోనే మజ్జి శ్రీనివాసరావును విజయనగరం పార్లమెంట్ సమన్వయకర్తగా నియమిస్తారని ప్రచారం జరిగింది. ఐతే అనూహ్యంగా విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జిగా మాజీ ఎంపీ బొత్స ఝూన్సీలక్ష్మి నియామకంతో విజయనగరంలో మజ్జి శ్రీనివాసరావుకు అవకాశాలు తగ్గిపోయాయి. మంత్రి బొత్సకు స్వయాన మేనల్లుడు అయిన మజ్జి శ్రీనివాసరావుకు ఎంపీగా అవకాశం ఇస్తే బొత్స కుటుంబంలో ఐదు టికెట్లు కేటాయించినట్లు అవుతోంది. ఇది విమర్శలకు కారణమయ్యే అవకాశం ఉండటంతో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేరు దాదాపు తెరమరగైందంటున్నారు.ఇక ప్రస్తుత ఎంపీ బెల్లానకు ప్రత్యామ్నాయంగా ఒక్క మజ్జి శ్రీనివాసరావు మాత్రమే కనిపించేవారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ బెల్లానకు అవకాశాలు మెరుగయ్యాయంటున్నారు. మంత్రి బొత్సకు శిష్యుడిగా గుర్తింపు పొందిన బెల్లానకు జడ్పీ చైర్మన్‌తో కొంత గ్యాప్ ఉందనే ప్రచారం ఉంది. కానీ, బొత్స అండదండలతో బెల్లానే ఎంపీగా బరిలో దిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారంఇక టీడీపీలో ఎంపీ అభ్యర్థి ఎవరన్నది మిలయన్ డాలర్ల ప్రశ్నగా మారింది. కేంద్ర మాజీ మంత్రి అశోక్ పోటీ చేస్తానంటే.. ఆయనే అభ్యర్థి అయ్యే అవకాశం ఉంది. కానీ, అశోక్ కొంతకాలంగా తన బంగ్లా దాటి రావడం లేదు. అశోక్ కుమార్తె అదితి విజయలక్ష్మి గజపతిరాజుకి విజయనగరం అసెంబ్లీ టికెట్ ఇచ్చింది టీడీపీ. ఆమె ప్రచారం ప్రారంభించినా, అశోక్ మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. అడపాదడపా మాత్రమే వచ్చి వెంటనే వెళ్లిపోతున్నారు. అశోక్ శైలిని పరిశీలిస్తున్న వారు ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారంటున్నారు. దీంతో విజయనగరం ఎంపీ అభ్యర్థి ఎంపిక టీడీపీకి సవాల్‌గా మారింది.కాస్తోకూస్తో పేరున్న నేతలు అంతా ఎమ్మెల్యేలుగా పోటీ చేయడానికే మొగ్గు చూపుతున్నారు. దీంతో ఎంపీ అభ్యర్థిగా చాలా మంది పేర్లు పరిశీలిస్తోంది టీడీపీ. అశోక్ పోటీ చేయనంటే, జిల్లా పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జునకు ఎంపీగా అవకాశం ఇవ్వాలని భావించింది పార్టీ. నాగార్జున ఇన్‌చార్జిగా ఉన్న చీపురుపల్లిలో మాజీ మంత్రి గంటా లేదంటే మాజీ ఎమ్మెల్యే మీసాల గీతను పోటీకి పెట్టాలని భావిస్తోంది టీడీపీ. ఐతే గంటా పేరు తెరపైకి వచ్చిన నుంచి అలక వహించిన నాగార్జున పూర్తిగా పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యారు. కీలకమైన ఎన్నికల సమయంలో ఇటు పార్టీ అగ్రనేతలకు.. అటు కేడర్‌కు దూరంగా ఉండటం? పైగా ఇతర ప్రైవేటు వివాదాల వల్ల ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ పక్కన పెట్టిందంటున్నారు.ఇక విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత, నెల్లిమర్ల టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజుతోపాటు తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ యజమాని పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే గీతకు విజయనగరంలో చాన్స్ దక్కనందున, చీపురుపల్లిలో పోటీకి పెట్టాలని ముందుగా భావించింది. ఐతే మాజీ మంత్రి గంటాయే అక్కడ బలమైన అభ్యర్థని సర్వేల్లో తేలిందని అంటున్నారు. దీంతో గీతను ఎంపీ అభ్యర్థిగా పరిశీలిస్తున్నారు. ఐతే ఆమె అభ్యర్థిత్వాన్ని మాజీ మంత్రి అశోక్ వ్యతిరేకిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో ప్రత్యామ్నాయంగా నెల్లిమర్ల టికెట్ దక్కని బంగార్రాజు పేరు తెరపైకి వచ్చింది. నెల్లిమర్ల సీటును జనసేనకు కేటాయించడంతో బంగార్రాజు ఎమ్మెల్యే కలలు ఫలించలేదు. దీంతో ఎంపీ అభ్యర్థిగా బంగార్రాజుకు అవకాశాలు మెరుగయ్యాయంటున్నారు. ఏదైనా సరే నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్న తూర్పు కాపు సామాజికవర్గానికి చెందిన వారినే ఎంపీగా పోటీకి పెట్టే అవకాశాలు ఉన్నాయంటున్నారుఇలా రెండు ప్రధాన పార్టీలకు ఎంపీ అభ్యర్థి ఎంపిక సవాల్‌గా మారిందంటున్నారు పరిశీలకులు. మూడు నాలుగు నెలలుగా రకరకాల పేర్లు ప్రచారం జరిగినా, ఇంతవరకు ఎవరికీ గ్రీన్‌సిగ్నల్ లభించలేదు. కొద్దిరోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున త్వరలో క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు.

# 10న వైసీపీ మ్యానిఫెస్టో



విజయవాడ, మార్చి 4 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా... వైసీపీ అడుగులు వేస్తుంది. ఇప్పటికే 'సిద్ధం' పేరిట భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్న వైసీపీ....మేనిఫెస్టో విడుదలకు ముహూర్తం ఖరారు చేసింది. ఈ నెల 10న బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద నిర్వహించి సిద్ధం సభలో మేనిఫెస్టో ప్రకటించనున్నారు. మేదరమెట్ల సిద్ధం సభ ఏర్పాట్లు వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. మేదరమెట్ల సిద్ధం సభలో వైసీపీ మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. ఇప్పటి వరకూ వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందో ఈ సభలో సీఎం జగన్ వివరిస్తారన్నారు. ఈ సభకు గత మూడు సభలు కంటే పెద్ద సంఖ్యలో సుమారు 15 లక్షల మంది హాజరవుతారన్నారు. మార్చి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని విజయసాయి రెడ్డి అన్నారు. దీంతో మార్చి 10 తర్వాత సీఎం జగన్ నియోజకవర్గాల పర్యటన ఉంటుందన్నారు. 25 ఎంపీ స్థానాల్లో విజయమే లక్ష్యంగా వైసీపీ ముందుకు వెళ్తుందన్నారు. సిద్ధం సభలతో వైసీపీ గ్రాఫ్ పెరిగిందని విజయసాయి రెడ్డి అన్నారు.వైసీపీ గత మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలకే పెద్ద పీట వేసిది. చాలా సింపుల్ గా ప్రజలకు సులభంగా చేరేలా ఉండే వైసీపీ మేనిఫెస్టో కూడా గత ఎన్నికల్లో విజయానికి ఒక కారణమని విశ్లేషకులు అంటారు. ఇదే తరహాలో ఈసారి కూడా వైసీపీ మేనిఫెస్టో ఉండనుందని సమాచారం. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మార్గాలకు ఈసారి మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇస్తారని తెలుస్తోంది. ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉపాధి అవకాశాలతో పాటు పేద, మధ్యతరగతి ప్రజలకు ఊతం అందించే సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలు ఉండే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగింపుతో పాటు కొత్త పథకాలు ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రలో ఎదురైన అనుభవాలతో మేనిఫెస్టో రూపొందించామని గతంలో వైసీపీ తెలిపారు. ఈసారి కూడా అదే తరహాలో మెరుగైన మేనిఫెస్టో రూపొందించేందుకు వైసీపీ అధిష్టానం కసరత్తు చేసింది. ఇప్పటికే సూపర్ సిక్స్ పేరుతో టీడీపీ మినీ మేనిఫెస్టో విడుదల చేసింది. టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో విడుదలకు కూడా కసరత్తు చేస్తుంది. దీంతో టీడీపీ-జనసేన కూటమికి ధీటైన మేనిఫెస్టోను రూపొందించాలని సీఎం వైసీపీ భావిస్తుంఈ సభకు 6 పార్లమెంట్ సెగ్మెంట్ల నుంచి జనం భారీగా కదిలి రాబోతున్నట్లుగా తెలిపారు.మనం మ్యానిఫెస్టోలో పొందుపరచబోయే అంశాల గురించి కూడా సీఎం జగన్ సిద్ధం సభలో తెలియజేస్తారు. మేనిఫెస్టో తయారవుతోది. సరైన సమయంలో రిలీజ్ చేస్తారు. ఆఖరి సిద్ధం సభకు 15లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నాం. 100 ఎకరాల స్థలంలో సభ ఉంటుంది. అవసరం నాలుగోవది, చివరిది మేదరమెట్లలో జరగబోతోంది. చివరి సభను వైసీపీ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 6 పార్లమెంట్ సెగ్మెంట్ల నుంచి వైసీపీ కేడర్ ను సమకూర్చి దాదాపు 100 ఎకరాల ప్రాంగణంలో సభ ఏర్పాటు చేస్తున్నారు. 15 లక్షల మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వైసీపీ నేతలు వెల్లడించారు. సభకు వచ్చే కేడర్ కు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలను సభా వేదికగా సీఎం జగన్ ప్రజలకు వివరించబోతున్నారు.

## మహాసేన రాజేష్ యూ టర్న్..

ఏలూరు, మార్చి 4 పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా నియమితులైన సరిపెళ్ల రాజేష్ సంచలన ప్రకటన చేశారు. అవసరమైతే తాను పోటీ నుంచి వైదొలుగుతానని అన్నారు. వైసీపీ కార్యకర్తలు చేస్తున్న దుష్ప్రచారంతో పార్టీకి నష్టం కలగకూడదని.. టీడీపీ-జనసేనపై ఆ ప్రభావం పడకుండా ఉండేందుకు అవసరమైతే పోటీ నుంచి వైదొలుగుతానని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పి. గన్నవరం నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో.. టీడీపీ సరిపెళ్ల రాజేష్ (మహాసేన రాజేష్) ను టీడీపీ ప్రకటించింది. ఆ వెంటనే వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో తనపై తీవ్రస్థాయిలో దుష్ప్రచారం చేస్తున్నారని మహాసేన రాజేష్ ప్రకటించారు. కాకినాడ జిల్లా ఉత్తరకంచిలోని తన నివాసంలో ఆయన మీడియాతో కూడా మాట్లాడారు. అంతకుముందు ఒక వీడియో విడుదల చేశారు.ఈ సందర్భంగా మహాసేన రాజేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఒక సామాన్యుడికి అవకాశం వస్తే వ్యవస్థ ఎలా ఏకమైపోతోందో రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారని అన్నారు. తనను అభ్యర్థిగా ప్రకటించి పోటీ చేయడానికి ప్రయత్నిస్తుంటేనే ఇంతలా దుష్ప్రచారం చేస్తున్నారంటే.. ఒకవేళ గెలిస్తే తనను చంపేస్తారేమో అని అన్నారు. తన పాత వీడియోలను ఎడిట్ చేసి తనతో పాటు టీడీపీ జనసేన నేతలను కించపరిచేందుకు అధికార పార్టీ కుట్ర చేస్తోందని అన్నారు. ఏడేళ్ల క్రితం మాట్లాడిన మాటలను వక్రీకరిస్తున్నారని.. ఇది సరైంది కాదని అన్నారు. తన వల్ల పార్టీకి నష్టం జరుగుతుందనుకుంటే తాను వైదొలగడానికి కూడా రెడీ అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ఆలోచన తనకు ఉందని.. అంతేకానీ, తనకు పదవులు అవసరం లేదని అన్నారు. వివేకా హత్య కేసులో నిందితుడు అవినాష్ రెడ్డి, సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడు అనంతబాబుకు ఏ అడ్డూ లేదని గుర్తు చేశారు. వాళ్లు పోటీచేస్తూ.. ప్రచారమూ చేస్తారని.. కానీ మహాసేన రాజేష్ మాత్రం పోటీ చేయకూడదని వాళ్లు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఒకవేళ అధిష్ఠానం తప్పదంటే, పోటీచేసి గెలిచే మొట్టమొదటి నియోజకవర్గం పి.గన్నవరమే అని రాజేష్ స్పష్టం చేశారు.మహాసేన రాజేష్ వ్యాఖ్యలతో ఆయన టికెట్ ను మరొకరికి కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. రాజేష్ స్థానంలో పి గన్నవరం స్థానంలో మోకా బాలగణపతిని నియమిస్తారని అంటున్నారు. కాట్రేనికోనకి చెందిన మోకా ఆనంద్ సాగర్ కుమారుడు బాలగణపతి.

# అసమ్మతి నేతలపై ఆపరేషన్ ఆకర్ష్...

విజయవాడ, మార్చి 4 ఆపరేషన్ ఆకర్ష్‌కు పదును పెట్టింది వైసీపీ అధిష్టానం.. తమ పార్టీ లీడర్లకు టీడీపీ గాలం వేస్తుంటే? ఆ పార్టీలో అసమ్మతులను ఆకర్షించే పని వేగవంతం చేసింది వైసీపీ.. ఈ ఆపరేషన్ ఆకర్ష్‌కు విజయవాడ ఎంపీ కేశినేని నానికి బాధ్యతలు అప్పగించింది.సుదీర్ఘకాలం టీడీపీలో పనిచేసిన ఎంపీ నాని? గత నెలలో వైసీపీలో చేరారు. ఇక అప్పటి నుంచి ఆ పార్టీలో అసంతృప్తిగా ఉన్నవారితో టచ్‌లో ఉన్న ఎంపీ నాని? పార్టీ ఆదేశాల ప్రకారం టీడీపీ అసంతృప్తులను ఆకర్షిస్తున్నారు. రాజోలు నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు వైసీపీలో చేరడం వెనుక నాని పాత్ర ఎక్కువగా ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో ఉమ్మడి కృష్ణా జిల్లాతోపాటు రాష్ట్రంలోని కీలక నియోజకవర్గాలకు చెందిన పలువురు నేతల పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయిటీడీపీ-జనసేన ఉమ్మడి జాబితాలో టికెట్లు దక్కని నేతలు? ప్రత్యామ్నాయంగా వైసీపీ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇదేసమయంలో సీఎం జగన్ సొంత నియోజకవర్గానికి చెందిన సతీశ్‌రెడ్డి కూడా ఫ్యాన్ పార్టీలో చేరనున్నారని ప్రచారం జరుగుతోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితోపాటు, సీఎం జగన్‌పైనా గతంలో పోటీచేశారు సతీశ్‌రెడ్డి. పులివెందులలో టీడీపీ అంటే సతీశ్‌రెడ్డే గుర్తుకువచ్చేవారు. అలాంటి నేతను ఆకర్షించి టీడీపీని దెబ్బతీయాలని భావిస్తున్నారు సీఎం జగన్. అదేవిధంగా ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, గన్నవరం మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, వంగవీటి రాధాకృష్ణ, జలీల్‌ఖాన్ పేర్లు వినిపిస్తున్నాయి. అవనిగడ్డ టికెట్ దక్కని బుద్ధప్రసాద్ టీడీపీపై అసంతృప్తితో ఉన్నారు. అవనిగడ్డలో వైసీపీకి కూడా సరైన అభ్యర్థి లేకపోవడంతో బుద్ధప్రసాద్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.అదేవిధంగా ప్రముఖ కాపు నేతగా రాష్ట్రంలో గుర్తింపు తెచ్చుకున్న వంగవీటి రాధాకృష్ణకు ఎక్కడా టికెట్ కేటాయించలేదు టీడీపీ. ఆయన అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తున్న పరిస్థితీ లేకపోవడంతో వైసీపీ రంగంలోకి దిగిందని చెబుతున్నారు. రాధాకృష్ణ వైసీపీలో చేరితే తగిన ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. అదేవిధంగా విజయవాడ వెస్ట్ టికెట్ ఆశించిన మాజీ మంత్రి జలీల్‌ఖాన్ వైసీపీ రాజ్యసభ సభ్యుడు అయోధ్యరామిరెడ్డితో కొద్దిరోజుల క్రితం భేటీ అయ్యారు. ఆ తర్వాత లోకేశ్‌తోనూ కలిసారు. ఇలా రెండు పడవలపై పయనిస్తున్న జలీల్‌ఖాన్ తీరు అనుమానాస్పదంగా ఉందంటున్నారు పరిశీలకులు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైసీపీ టికెట్లు దాదాపు ప్రకటించింది. ఐతే అవనిగడ్డ సమన్వయకర్తగా నియమించిన సింహాద్రి చంద్రశేఖరరావు పోటీకి విముఖంగా ఉన్నారనే టాక్‌తో బుద్ధప్రసాద్‌తో మంతనాలు జరుపుతోంది వైసీపీ. ఇక ముద్దరబోయిన వెంకటేశ్వరరావుకు నూజివీడు టికెట్ నిరాకరించింది టీడీపీ? దీంతో గన్నవరం టికెట్ ఇస్తామని వైసీపీ ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. సీఎం జగన్‌ను కూడా కలిశారు ముద్దరబోయిన? ఐతే తాజాగా గన్నవరంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వంశీనే మళ్లీ పోటీ చేసే అవకాశం ఉండటంతో ముద్దరబోయిన వెనక్కు తగ్గారంటున్నారు. ఇక అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణతోనూ వైసీపీ సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆ నియోజకవర్గం జనసేనకు కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే పీలాకు నిరాశే ఎదురైంది. ఐతే జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణతో పీలాకు బంధుత్వం ఉందంటున్నారు. దీనివల్ల ఆయన వైసీపీలోకి వెళ్లే పరిస్థితి కనిపించడంలేదు. ఇక తెలుగుదేశం పార్టీకి కంచుకోట అయిన ఉండి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే శివరామరాజుతో వైసీపీ టచ్‌లోకి వెళ్లినట్లు టాక్ వినిపిస్తోంది.గత ఎన్నికల్లో నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన శివరామరాజు? అప్పట్లో తన సిట్టింగ్ స్థానమైన ఉండిని త్యాగం చేశారు. ఈ ఎన్నికల్లో ఉండి నుంచి పోటీచేయాలని శివరామరాజు భావిస్తే, సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజుకే చాన్స్ ఇచ్చింది వైసీపీ. దీంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు శివరామరాజు. కీలకమైన నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో శివరామరాజును ఆకర్షిస్తే బాగుంటుందనే ఆలోచనతో వైసీపీ సంప్రదించినట్లు తెలుస్తోంది. వైసీపీ ప్లాన్‌ను గమనించిన సిట్టింగ్ ఎంపీ రఘురామకృష్ణంరాజు వెంటనే రంగంలోకి దిగి శివరామరాజుతో మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది.ఇలా తెలుగుదేశం-జనసేన కూటమిలో అసంతృప్తిగా ఉన్నవారితో టచ్‌లోకి వెళుతున్న వైసీపీ?. వారిని పార్టీలో చేర్చుకోడానికి చురుగ్గా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇదేసమయంలో టీడీపీ అధిష్టానం కూడా అసంతృప్తులతో చర్చలు జరుపుతోంది. అధికారంలోకి వస్తే తగిన గుర్తింపు దక్కుతుందని భరోసా ఇస్తోంది. ఐతే చాలామంది నేతలు వైసీపీలో చేరేందుకే మక్కువ చూపుతున్నట్లు చెబుతున్నారు. పులివెందులకు చెందిన సతీశ్‌రెడ్డి దాదాపు వైసీపీలో చేరేందుకు సిద్ధమవగా, తగిన హామీ ఇస్తే చేరేందుకు ముద్దరబోయిన సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు. ఇక బుద్ధప్రసాద్, వంగవీటి రాధాకృష్ణ, శివరామరాజు, జలీల్‌ఖాన్ ఊగిసలాటలో ఉన్నారంటున్నారు. మొత్తానికి ఒకటి రెండు రోజుల్లో ఈ నేతల వలసపై క్లారిటీ వస్తుందంటున్నారు పరిశీలకులు.

## ఈ వేలం ద్వారా తిరుమల కానుకలు

తిరుమల, మార్చి 4 టీటీడీ శ్రీవారి భక్తులకు ఒక శుభవార్త చెప్పింది. స్వామివారి హుండీలలో భక్తులు సమర్పించిన వాచీలు, మొబైల్ ఫోన్స్ ను కొనుగోలు చేసుకునేందుకు అద్భుతమైన అవకాశాన్ని ఇస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో స్వామి వారి పై భక్తితో భక్తులు హుండీ ద్వారా కానుకగా సమర్పించిన వాచీలు, మొబైల్ ఫోన్లను మార్చి 13న ఏపీ ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నట్టు టీటీడీ ప్రకటించింది. ఇక టీటీడీ వేలం వేసే వాటిలో టైటాన్, క్యాషియో, టైమెక్స్, ఆల్విన్, సొనాట, టైమ్‌వెల్, ఫాస్ట్‌ట్రాక్, ర్యాడో కంపెనీల వాచీలున్నాయి. ఐ ఫోన్లు, వివో, నోకియా, కార్బన్, శామ్సంగ్, మోటోరోలా, ఒప్పో కంపెనీల మొబైల్ ఫోన్లు వున్నాయి. కొత్తవి, ఉపయోగించిన, పాక్షికంగా దెబ్బతిన్న వాచీలు మొత్తం 23 లాట్లు, మొబైల్ ఫోన్లు 27 లాట్లు ఈ-వేలంలో ఉంచినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో కార్యాలయం వేళల్లో సంప్రదించాలని సూచించింది.

# 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి...!

**ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రంగన్న..!**




శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:పెద్ద కడుబూరు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ లో 2024- 25కి 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ రంగన్న సోమవారం తెలిపారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రంగన్న మాట్లాడుతూ ఈ నెల4 నుంచి 31 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు, ఓసి, బీసీలు, 01-09-2012 నుంచి 31-08-2014 మధ్య, ఎస్సీ ,ఎస్టీ ,విద్యార్థులు 01-09-2010 నుంచి 31-08-2014 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు, ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేయాలన్నారు,

## శ్రీశైలానికి తరలి వెళ్లిన శివ స్వాములు..!

**శ్రీశైలానికి వెళ్లే శివ స్వాములకు సర్పంచులు బిస్కెట్లు పంపిణీ..!**
**హులికన్వి సర్పంచ్, చిన్నమహాదేవ, కల్లు కుంట సర్పంచ్ ఇస్మాయిల్..!**



శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:పెద్దకడబూరు మండలం లోని కల్లుకుంట, హులీకన్వి ,గ్రామలలో శివ దీక్ష బూనిన శివ స్వాములు సోమవారం ఇరుముడి సమర్పించేందుకు శ్రీశైలానికి తరలి వెళ్లారు, గ్రామాలలో చిన్నారులు మహిళలు కలసాలతో బ్యాండ్ మేళాలు మధ్య గ్రామ పూరవిధుల గుండా ఊరేగింపు శివ స్వాములను అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ శైలానికి సాగనంపారు, శివ స్వాములు ఓం నమశ్శివాయ నినాదలతో గ్రామాలలో మార్మోగింది, శ్రీ శైలానికి వెళ్లే స్వాములకు గ్రామ సర్పంచులు, చిన్న మహాదేవ, డాక్టర్ ఇస్మహల్, అల్పాహారంగా బిస్కెట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు.

**ఇరుముడులతో బయలుదేరిన శివ మాల భక్తులు.**




నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:- మండల పరిధిలోని బి. నాగిరెడ్డి పల్లె గ్రామం నుండి శివమాలధారన ధరించిన భక్తులు సోమవారం శ్రీశైల కొండకు బయలుదేరారు. 41 రోజుల పాటు నిష్ట భక్తిశ్రద్ధలతో శివ నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఇరుముడి కట్టుకొని శివ నామస్మరణ స్మరించుచు మాలధారణ విడిచేందుకు శ్రీశైలం కొండకు బయలుదేరారు. శివస్వాములు కొండకు బయలుదేరుతున్న తరుణంలో కుటుంబ సభ్యులు ,బంధువులు, మిత్రులు ,శ్రేయోభిలాషులు స్వామి మాలధారణ భక్తులు క్షేమంగా వెళ్లి రావాలని ఘనంగా గ్రామ ప్రజలు పెద్దలు వీడ్కోలు పలికారు.

## క్యాన్సర్ బాధితురాలికి తపనా ఆర్థిక సాయం....!

ఏలూరు జిల్లా మార్చ్ 4 (కుక్కునూరు ప్రస్థానం) కుక్కునూరు మండలం బెస్తగూడెంలో థైరాయిడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న శ్రీరాముల అపర్ణ కు తపనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, బిజెపి మండల కోశాధికారి వాడపల్లి లక్ష్మణాచార్యులు చేతులమీదుగా రూ. 25వేలు ఆర్థిక సాయం అందజేశారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా తపనా



చౌదరి బెస్తగూడెంలో పల్లె నిద్ర చేసిన సందర్భంగా బాధితురాలు అపర్ణ గురించి తెలుసుకుని, ఇచ్చిన హామీ ప్రకారం నగదును పంపించారని బిజెపి ఉపాధ్యక్షులు సతీష్ తెలిపారు

# మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



విద్యుత్ అలంకారంలో భీమేశ్వరాలయం



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధిప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సామర్లకోట శ్రీ చాళుక్య కుమారరామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 6వ తేదీ బుధవారం నుంచి 11వ తేదీ సోమవారం వరకూ మహా శివరాత్రి ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సర్వంగసంద్రంగా అలంకరించారు.ఈ సందర్భంగా సోమవారం ఆలయ కార్యనిర్వహధికారి బళ్ల నీలకంఠం విలేకర్లతో మాట్లాడుతూ 6వ తేదీ ఉదయం 9.25 గంటలకు విగ్నేశ్వర పూజ,అంకురార్పనతో మహా శివరాత్రి పూజలు ప్రారంభమవుతాయని అదే రోజు రాత్రి 9.20 గంటలకు స్వామివారి కళ్యాణ పూజలు జరగనున్నట్టు తెలిపారు.అలాగే 7వ తేదీన స్వామి వారికి,అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు,సాయంత్రం నీరాజన మంత్ర పుష్పములు నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా 8వ తేదీ మహా శివరాత్రి పర్వదినం కావడంతో తెల్లవారు జాము ఒంటిగంట నుంచి స్వామివారి మూల విరాట్ నందు అభిషేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అలాగే రాత్రి 10గంటల నుంచి స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం,లింగోద్భావ కాల పూజ,పిఠాపురం రాజా వారి గోత్ర నామాలతో జరుగుతాయి అన్నారు.అలాగే 9వ తేదీ శనివారం మధ్యాహ్నాం 3.20 గంటల నుంచి స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా పుర వీదుల్లో నిర్వహించ నున్నట్టు ఆయన చెప్పారు.10వ తేదీన స్వామివారికి,అమ్మవారికి త్రినవాల స్నానం,తీర్ధపు సేవ నిర్వహిస్తారన్నారు.తదుపరి 11వ తేదీ సోమవారం రాత్రి 7.45 గంటల నుంచి స్వామి వారికి,అమ్మవారికి శ్రీ పుష్ప యోగోత్సవం పూజలు ఘనంగా నిర్వహించ నున్నట్టు చెప్పారు.ఈ పూజాలతో ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కార్య అధికారి నీలకంఠం వివరించారు.అలాగే ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రతీరోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.కాగా మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు,సేవా కార్యక్రమాలు, భారీ బందోబస్తు,స్వచ్ఛంద సంస్థల సేవలు అందుబాటులో ఉంచుతున్నట్టు చెప్పారు.ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా ఆలయ అధికారి నీలకంఠం తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి..!

**ఏపీయూడబ్ల్యూజే, ఆధ్వర్యంలో తాసిల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రం..!**
**ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు,ఈరన్న ,పుల్లయ్య,భీమన్న..!**



శ్రీ ప్రస్థాన ప్రతినిధి భీమన్న రిపోర్టర్ :పెద్ద కడుబూరు మండలంలోని ఏపీయూడబ్ల్యూజే మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సురేష్ బాబుకు అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు, అర్హులైన అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా ఇల్లు స్థలాలు ఇవ్వాలని వారు కోరారు, మార్చి 12 లేదా 13 తేదీలలో వెలుగుబడుతున్న ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో జర్నలిస్టులకు తక్షణమే ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు, ఈరన్న, రామన్న, నారాయణ ,మల్లికార్జున, పుల్లయ్య, భీమన్న ,ఏలియాస్, రాజు, తదితర పత్రికేయులు, పాల్గొన్నారు

# పోలోయో చుక్కలతో చిన్నారులకు బంగారు భవిష్యత్తు...

**మండల వైద్యాధికారి డాక్టర్. నాగేంద్ర..**

దొర్నిపాడు, మార్చి:04, శ్రీ ప్రస్థానం న్యూస్:- రెండూ పోలియో చుక్కల తో పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర, అన్నారు.. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారము దొర్నిపాడు మండల కేంద్రము లోని పి.హెచ్.సి, తో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఐదేళ్ళ లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారబించారు..ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తల్లి దండ్రులు విదిగా పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించా లన్నారు..మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 18 పోలియో కేంద్రాల్లో 1580 మంది ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు.. కావున చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పల్స్ పోలియో కేంద్రాలకు వెళ్ళి పోలియో చుక్కలు వేయించేలా బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి. హెచ్ ఓ. రవి కుమార్, వైద్య సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొ న్నారు..




# మృతి చెందిన రైతు కుటుంబానికి వైసీపీ నేత పరామర్శ..!



**బొలెరో టైర్ పగిలి రైతు మృతి..!**
**మృతి చెందిన కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం..!**
**వైసిపి నేతలు వై ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి...!**



శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్;పెద్దకడబూర్ మండలంలోని కంబలదిన్నె కు చెందిన దుబ్బన్న గారి నరసయ్య కుమారుడు రైతు బోయ రోగెన్న, తాను పండించిన పంటను అమ్మడానికి కర్ణాటక రాష్ట్రానికి బ్యాడిగీకి బొలెరోలో తీసుకు వెళ్తుండగా ఆదివారం టైర్ పగిలి బోల్తా పడింది, దీంతో రోగెన్న తీవ్రంగా గాయపడ్డారు, చికిత్స నిమిత్తం కర్ణాటకలోనే బళ్లారి హాస్పటల్ కి తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందారు, రోగెన్న మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు శ్లోకాసముద్రంలో మునిగిపోయారు, ఈ విషయం తెలుసుకున్న, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు వై ప్రదీప్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, సోమవారం మృత్తిని కుటుంబాన్ని పరామర్శించారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు, ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు, అలాగే మట్టి ఖర్చులకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కమ్మలదిన్నె గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## వృద్దురాలి పింఛన్ రద్దుపై కలెక్టర్ కు ఫిర్యాదు



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధిసామర్లకోట పట్టణ పరిధిలో 28వ వార్డులో 107 సంవత్సరాల వయసు గల వృద్దురాలికి పింఛను రద్దు కావడం పై పలువురు కౌన్సిలర్ లు జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశారు.ఒకే రేషన్ కార్డు పై ఇంట్లో రెండు పెన్షన్ గతంలో రాగా తాజాగా పించను అర్హత ఉన్న ఒంటరి మహిళ,వృద్ధురాలు అయిన 107 సంవత్సరాలు వయసున్న వృద్దురాలికి వృద్ధాప్య పింఛన్ నిలిపోయినట్టు వార్డు కౌన్సిలర్ రెడ్నం సునీత ను ఆశ్రాయించగా రెడ్నం దొరబాబు,కౌన్సిలర్ లు నేతల హరిబాబు,గుబ్బలసత్య నారాయణలు సోమవారం స్పందనలో కలెక్టర్ కృత్తిక శుక్ల ను కలిసి ఫిర్యాదు చేశారు.దానితో కలెక్టర్ సంబంధిత అధికారులను అదేసిస్తూ 107 సంవత్సరాల వృద్దురాలికి పింఛను పునరుద్దరించాలని సూచించారు.

## ప్రతీ ఒక్కరూ భద్రత ప్రమాణాలు పాటించాలి:కల్లోల్ కుమార్ ఘోష్



సామర్లకోట శ్రీ ప్రస్తానం ప్రతినిధిప్రతి ఒక్కరూ భద్రత ప్రమాణాలు పాటించాలని తద్వారా పరిశ్రమ,సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని రాక్ సిరామిక్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కల్లోల్ కుమార్ ఘోష్ పేర్కొన్నారు.53వ జాతీయ భద్రతా వారత్సవాల్లో భాగంగా సోమవారం సామర్లకోట రాక్ సిరామిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కల్లోల్ కుమార్ ఘోష్ భద్రత పతాకాన్ని ఎగురవేసి జాతీయ భద్రత వారోత్సవాలను ప్రారంభించారు.అనంతరం పరిశ్రమలో సిబ్బందిచే భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో హెడ్ హెచ్ ఆర్ అండ్ అడ్మిన్ టి నీరజ్ కుమార్,జనరల్ మేనేజర్ సప్లై చైన్ మానెజ్మెంట్ రాజిందర్ సింగ్ మాన్,టైల్స్ హెడ్ వినోద పైక వాసుదేవ,శానిటరీ వేర్ హెడ్ చెల్ల దుర్గై,పర్చేజ్ హెడ్ వెంకటేశ్వర రావు,ఈ హెచ్ ఎస్ మేనేజర్ బాలాజీ,పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ వి జి ఎస్ కుమార్,ఇతర కంపెనీ అధికారులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం లో వైసిపి కి భారీ షాక్, టి డి పి. చేరిక...

దొర్ని పాడు,మార్చి :03, శ్రీ ప్రస్థానం న్యూస్:- ఆళ్లగడ్డ నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిల ప్రియ, నాయకత్వానికి మద్దతుగా వైసిపి నుంచి భారీగా వలసలు పెరిగాయి..మండలం లోని రామచంద్రా పురం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్,బబ్బురీ క్రిష్ణ ఉమాదేవి దంపతులతో పాటు ఎంపిటీసీ. సభ్యులు కొంకా రాధమ్మ, మరో 50 కుటుంబాలకు పైగా వైసిపి,ని వీడి ఆదివారం ఆళ్లగడ్డ నియోజకవర్గం మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, భార్గవ నాయుడు,సమక్షం లో టి డి పి.లో చేరారు. ఈ సంధర్బంగా ఆమెకు సర్పంచ్ బబ్బూరి ఉమాదేవి, మండల గ్రామ స్థాయి టిడిపి నాయకులు, భూమా కార్యకర్తలు కలిసి ఘనంగా స్వాగతం పలుకుతూ సాదరంగా ఆహ్వానించారు..అనంతరము వైదిపిని వీడిన వారందరికి టిడిపి. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. టి డి పి. తీర్థం పుచ్చుకున్న అనంతరం సర్పంచ్ బబ్బురి ఉమాదేవి మాట్లాడుతూ వైసిపి.పార్టి యెక్క సిద్దాంతాలు నచ్చకనే తెలుగుదేశంలో పార్టీలో చేరినట్లు అమే తెలిపారు.. ఈ కార్యక్రమంలో టి డి పి. నాయకులు మల్బరీ దయా, బబ్బురీ వెంకట సుబ్బ నాయుడు, తలారి చౌడయ్యా, సిద్ది సత్యం, సిద్ది నారాయణ, ఏరాసు ప్రసాద్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, చక్రవర్తి నాయుడు,కొత్త పల్లె సురేంద్ర, బి. వెంకట్రామి రెడ్డి, భూమా ప్రభాకర్ రెడ్డి,భూమ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు..







EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757